నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16



బుధవారం జరగనున్న సీఎం సభకు మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద వేదిక



## సారొస్తున్నారు

నేడు మేడ్చల్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్

గుండ్లపోచంపల్లిలో బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తి

లక్ష మందితో సభ నిర్వహించేలా సన్నాహాలు

సభాస్థలిని పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

12



ఆర్కేపురం డివిజన్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

పదేండ్ల అభివృద్ధికి ప్రజల ఆశీర్వాదం

నిత్యం ప్రజల మధ్యనే ఎమ్మెల్యేలు

అభివృద్ధి వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..

గులాబీ మ్యానిఫెస్టోకు విశేష ఆదరణ

3




# బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం

## అభ్యర్థుల పాదయాత్రకు నీరాజనం

**ప్రచార పర్వంలో** కారు టాప్‌గేరులో దూసుకుపోతున్నది. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే బీఫాంలు అందుకున్న అభ్యర్థులు నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారు. పదేండ్ల అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ వాడవాడలా పర్యటిస్తున్నారు. గులాబీ బాస్ ఆదేశాలు పాటిస్తూనే సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రాలుగా ముందుకు సాగుతున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీపై ప్రజల ఆదరణ చూసి ప్రతిపక్ష పార్టీల వెన్నులో ఓటమి భయం కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

- సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ)



## గాంధీ భవన్ టు బాపూఘాట్

వయా భాగ్యలక్ష్మి టెంపుల్

కాంగ్రెస్‌లో ఆరని అసంతృప్తి జ్వాలలు

మూడో రోజూ భగ్గుమన్న నిరసనలు

3



వెంగళరావునగర్ డివిజన్‌లో మహిళలకు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను అందజేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్‌లో కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మల్కాజిగిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

# దోస్తీ కుస్తీ

## బీజేపీ, టీడీపీ పొత్తు పొడుస్తుందా..!

లీడర్లలో ఆందోళన.. క్యాడర్‌లో అయోమయం

పొత్తుపై కాషాయ పార్టీ సర్వే

ఆశావహుల్లో టెన్షన్.. టెన్షన్

అలయెన్స్ అయితే తప్పని త్యాగం

I



**అధికార బీఆర్ఎస్** పార్టీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతుంటే ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థిని ప్రకటించడానికే మల్లగుల్లాలు పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే తొలి జాబితా ప్రకటించగా, బీజేపీ ఇంతవరకూ ఉలుకూ పలుకూ లేదు. బీజేపీ లీడర్లు టీడీపీతో పొత్తు కోసం ఉవ్విళ్లూరుతుండగా, క్యాడర్‌లో తీవ్ర అయోమయం కనిపిస్తున్నది. పొత్తు పొడిస్తే.. ఎవరికి టికెట్‌కు ఎసరొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఆశావహులు టెన్షన్ పడుతూ తమ గాడ్ ఫాదర్‌లను ప్రసన్నం చేసుకోవడానికి ఆయా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

- సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ)



కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ బాపూఘాట్‌లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు